సాక్షి
అనంతపురం | గురువారం |
జూలై | 13 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ APPSC HWO Screening Test Results
→ PhD Admissions at IGNOU, New Delhi
→ Sakshi Bhavita AP & TS Editions Available Online

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం



Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ మోడల్ పేపర్

ప్రశ్నల సంఖ్య: 150 | మార్కులు: 150 | సమయం: 150 నిమిషాలు

## పేపర్ - II: పాలిటీ, ఏపీ హిస్టరీ

**1. భారత ప్రభుత్వ చట్టం -1935 ప్రకారం ద్విసభా విధానాన్ని తొలిసారి ఎన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు?**
1) 5  2) 6  3) 7  4) 8

**2. భారత స్వాతంత్ర్య సమస్య పరిష్కారానికి 1944లో సి. రాజగోపాలాచారి విడుదల చేసిన ఏ కరపత్రం 'రాజాజీ ఫార్ములా'గా ప్రసిద్ధి చెందింది?**
1) The way out pamphlet
2) Problem Ended
3) Final solution
4) Referendum

**3. కింది వాటిలో లార్డ్ రీడింగ్ భారత వైస్రాయ్‌గా ఉన్నప్పుడు ఏర్పడిన పార్టీలు ఏవి?**
ఎ) హిందూ మహాసభ
బి) స్వరాజ్ పార్టీ
సి) కమ్యూనిస్ట్ పార్టీ
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి, సి

**4. రాజ్యాంగ పరిషత్‌లో వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1) మద్రాస్ – 49 మంది సభ్యులు
2) బొంబాయి – 31 మంది సభ్యులు
3) యునైటెడ్ ప్రావిన్స్ – 55 మంది సభ్యులు
4) బిహార్ – 36 మంది సభ్యులు

**5. భారత రాజ్యాంగ పరిషత్‌కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) తొలి సమావేశం – 1946 డిసెంబర్ 9
బి) రాజ్యాంగ ఆమోదానికి చివరి సమావేశం – 1949 నవంబర్ 26
సి) రాజ్యాంగ రూపకల్పన కోసం నిర్వహించిన సమావేశాల సంఖ్య – 11
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి, సి

**6. కింది వారిలో ముసాయిదా కమిటీ సభ్యులు కాని వారెవరు?**
1) కె.ఎం. మున్షీ  2) సయ్యద్ సాదుల్లా
3) అనంత శయనం అయ్యంగార్
4) ఎన్. గోపాలస్వామి అయ్యంగార్

**7. 'వైమార్' రాజ్యాంగం ఏ దేశానికి చెందింది?**
1) ఫ్రాన్స్  2) జర్మనీ
3) ఇంగ్లండ్  4) రష్యా

**8. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను ఏ సంవత్సరం వరకు మార్చకూడదు?**
1) 2020  2) 2021
3) 2025  4) 2026

**9. వస్తుసేవల పన్నుకు (జీఎస్‌టీ) సంబంధించిన జీఎస్‌టీ కౌన్సిల్‌ను ఏ ఆర్టికల్ ప్రకారం ఏర్పాటు చేశారు?**
1) 246 (A)  2) 269 (A)
3) 279 (A)  4) 289 (A)

**10. ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్‌కు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ) పట్టభద్రుల నియోజకవర్గ సభ్యులు – 5 మంది
బి) స్థానిక సంస్థల సభ్యులతో ఎన్నికయ్యే వారు – 20 మంది
సి) గవర్నర్ నియమించే వారు - 8 మంది
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి, సి

**11. 'క్లోజర్' అనే పదానికి పార్లమెంటరీ పరిభాషలో అర్థం?**
1) ఆరోజు సమావేశాల ముగింపు
2) పార్లమెంట్ సమావేశాల ముగింపు
3) ఒక తీర్మానంపై చర్చ ముగింపు
4) లోక్‌సభ రద్దయ్యాక బిల్లులను ముగింపు చేయడం

**12. భారతదేశంలో అంతిమ సార్వభౌమాధికారం ఎవరికి ఉంటుంది?**
1) ప్రజలు  2) సుప్రీంకోర్టు
3) పార్లమెంట్  4) కేంద్ర ప్రభుత్వం

**13. భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్‌లో నూతన భాషలు చేర్చడానికి చేసిన రాజ్యాంగ సవరణ చట్టాలు?**
1) 21, 71, 91  2) 21, 72, 91
3) 22, 72, 92  4) 21, 71, 92

**14. భారత రాజ్యాంగానికి చేసిన వివిధ రాజ్యాంగ సవరణ చట్టాలను న్యాయస్థానాల్లో సవాల్ చేసిన వారికి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ) 1వ సవరణ – శంకరీ ప్రసాద్
బి) 17వ సవరణ – సజ్జన్ సింగ్
సి) 44వ సవరణ – మినర్వామిల్స్ కేసు
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి, సి

**15. భారత సుప్రీంకోర్టు.. సహజ న్యాయ సూత్రాలను ప్రస్తావిస్తూ 'ఆడి అల్టరమ్ పార్టం' అనే పదాన్ని తరచుగా వినియోగించింది. దీని అర్థం?**
1) అన్యాయంగా ఏ వ్యక్తిని శిక్షించరాదు
2) విచారణ తర్వాత మాత్రమే శిక్షించాలి
3) చెప్పేది వినిపించుకోకుండా ఏ వ్యక్తినీ శిక్షించరాదు
4) బలవంతంగా నేరాన్ని ఒప్పించరాదు

**16. ఒక ప్రైవేట్ వ్యక్తిని ఒక పని చేయకుండా ఆదేశిస్తూ జారీ చేసే రిట్?**
1) మ్యాండెటరీ ఇంజక్షన్
2) మ్యాండెటరీ మాండమస్
3) రెస్ట్రిక్టివ్ ఇంజక్షన్
4) రెస్ట్రిక్టివ్ మాండమస్

**17. రాజ్యాంగం ప్రకారం కింది వాటిలో అత్యంత ఆవశ్యకమైంది ఏది?**
1) పౌరుడు ప్రాథమిక హక్కులు అనుభవించడం
2) పౌరుడు ప్రాథమిక విధులు నిర్వర్తించడం
3) రాజ్యం సంక్షేమ పథకాలను అమలు చేయడం
4) పార్లమెంట్ శాసనాలు చేయడం

**18. కింది వాటిలో భారత రాజ్యాంగం నిషేధించని అంశం ఏది?**
1) అస్పృశ్యత
2) బాల కార్మిక వ్యవస్థ
3) పీడన నిరోధం
4) బాల్య వివాహాల రద్దు

**19. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కింది ఆదేశిక సూత్రాల్లో మొదటగా అమలు చేసిన ఆర్టికల్ ఏది?**
1) 40  2) 44  3) 45  4) 46

**20. ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 41లో లేని అంశం ఏది?**
1) పనిహక్కు  2) వృద్ధాప్య పెన్షన్లు
3) విద్యాహక్కు
4) ప్రభుత్వ సహాయం పొందే హక్కు

**21. భారత రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కింది వాటిలో సరైంది?**
ఎ) అన్ని రాష్ట్రాల ఎంపీల ఓటు విలువ సమానం
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎమ్మెల్యేల ఓటు విలువ సమానం
సి) ఢిల్లీ, పుదుచ్చేరి ఎమ్మెల్యేల ఓటు విలువ సమానం
1) ఎ  2) ఎ, బి
3) ఎ, బి, సి  4) ఎ, సి

**22. రాజ్యాంగంలో వివిధ అంశాల స్వీకరణకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**
1) చట్టం నిర్ధారించిన పద్ధతి – జపాన్
2) చట్టం నుంచి అందరికీ సమాన రక్షణ – ఇంగ్లండ్
3) ప్రాథమిక హక్కుల తాత్కాలిక రద్దు – జర్మనీ
4) రిట్స్ జారీ విధానం – ఇంగ్లండ్

**23. ఆదేశిక సూత్రాలను శాసన వ్యవస్థకు కరదీపికగా పేర్కొన్న వారెవరు?**
1) ఎం.సి. సెతల్వాడ్
2) ఎం.సి. చాగ్లా  3) కె.టి. షా
4) కె.సి. వేర్

**24. రాజ్యాంగం ప్రకారం భారత ప్రధానమంత్రి?**
1) పరోక్షంగా ఎన్నికవుతారు
2) ప్రత్యక్షంగా ఎన్నికవుతారు
3) నియమితులవుతారు
4) అధిష్ఠానం ఎన్నుకుంటుంది

**25. కింది వారిలో ఎవరి తొలగింపు అత్యంత క్లిష్టమైంది?**
1) రాష్ట్రపతి  2) ఉపరాష్ట్రపతి
3) ప్రధానమంత్రి
4) హైకోర్టు న్యాయమూర్తి

**26. కింది వాటిలో భారత రాష్ట్రపతి స్వయంగా ప్రకటించే అత్యవసర పరిస్థితి ఏది?**
1) జాతీయ అత్యవసర పరిస్థితి
2) రాష్ట్రపతి పాలన
3) ఆర్థిక అత్యవసర పరిస్థితి
4) పైవేవీకాదు

**27. భారత రాష్ట్రపతికి సాధారణ బిల్లుల ఆమోదంలో 'పాకెట్ వీటో' అధికారం ఉండటానికి కారణం?**
1) 30 రోజుల్లో బిల్లును ఆమోదించాల్సి ఉండటం
2) 14 రోజుల్లో బిల్లును ఆమోదించాల్సి ఉండటం
3) 6 నెలల్లో బిల్లుని ఆమోదించాల్సి ఉండటం
4) బిల్లుల ఆమోదానికి నిర్ణీత కాలపరిమితి లేకపోవడం

**28. కింది వాటిలో సరికానిది ఏది?**
1) ఉపరాష్ట్రపతి పదవి – ఆర్టికల్ 64
2) అటార్నీ జనరల్ – ఆర్టికల్ 76
3) కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ – ఆర్టికల్ 148
4) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్– ఆర్టికల్ 315

**29. కింది పేర్కొన్న ఏ సందర్భంలో ప్రధాన మంత్రి రాజీనామా చేయాలి?**
1) లోక్‌సభ అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరించినప్పుడు
2) లోక్‌సభ విశ్వాస తీర్మానాన్ని ఆమోదించినప్పుడు
3) లోక్‌సభ బడ్జెట్‌ను ఆమోదించినప్పుడు
4) ప్రైవేట్ బిల్లును ప్రభుత్వం వ్యతిరేకిస్తుంటే, లోక్‌సభ ఆమోదించినప్పుడు

**30. భారత ప్రధానమంత్రిని 'సమానుల్లో ప్రథముడు' అని వ్యాఖ్యానించినవారు?**
1) లార్డ్ మోర్లే  2) రామ్ సెమ్యూర్
3) థామస్ మన్రో  4) కె.సి. వేర్

**31. జాతీయ స్థాయిలో వివిధ కమిషన్ల చైర్ పర్సన్‌లకు సంబంధించి కింది వాటిలో సరైంది?**
ఎ) ఎస్సీ కమిషన్ – రాంశంకర్ కఠారియా
బి) ఎస్టీ కమిషన్ – నందకుమార్ సాయి
సి) మైనారిటీ కమిషన్ – గయారుల్ హసన్
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి, సి

**32. లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన వారిలో భారత రాష్ట్రపతిగా పోటీ చేసిన తొలి వ్యక్తి?**
1) మీరాకుమార్  2) జాకీర్ హుస్సేన్
3) నీలం సంజీవరెడ్డి
4) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

**33. కింది వాటిలో సరికానిది?**
1) బి.జె.పి. అత్యధిక స్థానాలు గెలుచుకుంది – 16వ లోక్‌సభ
2) బి.జె.పి. అతి తక్కువ స్థానాలు గెలుచుకుంది – 9వ లోక్‌సభ
3) కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది – 8వ లోక్‌సభ
4) కాంగ్రెస్ అతి తక్కువ స్థానాలు గెలుచుకుంది – 16వ లోక్‌సభ

**34. సభను సభాధ్యక్షుడు నిరవధికంగా వాయిదా వేయడం అనేది?**
1) అడ్జర్న్  2) క్లోజర్
3) ఈల్డింగ్ ది ఫ్లోర్
4) సైనేడీ

**35. కింది వాటిలో పి.వి. నరసింహారావు ప్రభుత్వం ప్రారంభించినవేవి?**
ఎ) ఎంపీ లాడ్స్
బి) ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్
సి) 17 పార్లమెంట్ కమిటీలు
డి) అంతర్రాష్ట్ర మండలి
1) ఎ, బి  2) ఎ, బి, సి
3) ఎ, సి, డి  4) ఎ, బి, సి, డి

**36. బోడోలాండ్ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌పై కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ?**
1) జి.కె. పిళ్లై కమిటీ
2) సేవాంగ్ కమిటీ
3) రూపేందర్ హుడా కమిటీ
4) పైవన్నీ

**37. రాష్ట్రాల పునర్విభజన సందర్భంగా 1956లో ఏర్పడిన హైకోర్టు ఏది?**
1) అహ్మదాబాద్  2) శ్రీనగర్
3) ఎర్నాకుళం  4) జబల్‌పూర్

**38. భారత న్యాయవ్యవస్థకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1) ఆర్టికల్ 131 - ప్రాథమిక విచారణాధికారం
2) ఆర్టికల్ 137 - తీర్పుల పునఃసమీక్ష
3) ఆర్టికల్ 136 - ప్రత్యేక సెలవు వివాదం
4) ఆర్టికల్ 139 - ప్రజా ప్రయోజన వ్యాజ్యం

**39. న్యాయ సమీక్ష నుంచి తప్పించుకోవడానికి ప్రభుత్వం అనుసరించే పద్ధతి?**
1) అనుకూలమైన వారిని న్యాయమూర్తులుగా నియమించడం
2) బలమైన సమాఖ్యను ఏర్పరచడం
3) రాజ్యాంగాన్ని సవరించడం
4) అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం

**40. కేంద్ర-రాష్ట్రాల మధ్య వచ్చే వివాదాలను సుప్రీంకోర్టు ఏ అధికారంలో అంతర్భాగంగా పరిష్కరిస్తుంది?**
1) అప్పీళ్ల విచారణాధికారం
2) ప్రారంభ విచారణాధికారం
3) న్యాయ సమీక్షాధికారం
4) పైవన్నీ

**41. హైకోర్టులకు సంబంధించి కింది వాటిలో భారత పార్లమెంట్ అధికారం కానిది ఏది?**
1) హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య నిర్ణయం
2) హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం
3) హైకోర్టు న్యాయమూర్తుల జీతాల పెంపు
4) నూతన హైకోర్టు ఏర్పాటు

**42. సుప్రీంకోర్టులో వేసే 'క్యూరేటివ్ పిటీషన్' ప్రధాన ఉద్దేశం?**
1) తీర్పును ఒప్పుకోవడం
2) తీర్పును ఒప్పుకోకపోవడం
3) అంతిమంగా మరోసారి పునఃసమీక్ష
4) మళ్లీ ప్రారంభం నుంచి విచారణ

**43. కింది ఏ రాష్ట్రాల్లో ఆర్టికల్ 164(1) ప్రకారం ఆయా గవర్నర్లు గిరిజన సంక్షేమ మంత్రిని తప్పనిసరిగా నియమించాల్సి ఉంటుంది?**
1) మధ్యప్రదేశ్, బిహార్, జార్ఖండ్, ఒడిశా
2) మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బిహార్
3) ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్
4) ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్

**44. 91వ రాజ్యాంగ సవరణ చట్టం (2003) ద్వారా రాష్ట్రస్థాయిలో మంత్రివర్గ పరిమాణం ఎంత ఉండాలి?**
1) విధానసభ సభ్యుల సంఖ్యలో 15 శాతం మించకూడదు, కనీసం 12 మంది
2) విధానసభ, విధాన పరిషత్ సభ్యుల సంఖ్యలో 15 శాతం మించకూడదు, కనీసం 10 మంది
3) విధానసభ సభ్యుల సంఖ్యలో 15 శాతం మించకూడదు, కనీసం 10 మంది
4) విధానసభ, విధాన పరిషత్ సభ్యుల సంఖ్యలో 15 శాతం మించకూడదు, కనీసం 10 మంది

**45. రాష్ట్రస్థాయిలో బిల్లుల ఆమోదంలో సంయుక్త సమావేశం..?**
1) ఉండదు
2) సాధారణ బిల్లు విషయంలో ఉంటుంది
3) రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో ఉంటుంది
4) బడ్జెట్‌ను ఆమోదించే విషయంలో ఉంటుంది

మిగతా తర్వాతి పేజీలో...